ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244
LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL
Regd. A-309

ఆంధ్రభూమి చందారేట్లు

	శ్రీమంతం క్వార్టా రు.	కోష్టు క్వార్టా రు.	మహాసం క్వార్టా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

రుచికరమైన వాన్ వెజిటేరియన్
లేక నాన్‌వెజిటేరియన్ భోజనానికి
ఎల్లప్పుడు గుర్తుంచుకోండి
హోటల్ అజంతా
కోఠి సెంటర్ (ఇండియన్ బ్యాంక్ పక్కన)
సుల్తాన్ బజార్, హైదరాబాద్
భోజన వసతి గృహం
కుటుంబాలకు ప్రత్యేక ఏర్పాటుగలదు
విందులకు ఏర్పాట్లు కూడా చేయగలము
ఫోన్ : 46997
(S.K.P)

సంపుటి 5 : సంచిక 98 * సికిందరాబాద్ 8-1-1965 శుక్రవారం * 6 పేజీలు : 7 పైసలు

ఆర్థిక విధానంలో వ్యవసాయాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానంపై ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి వివరణ

రైతులకు ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాల కల్పన అవసరమని ప్రకటన

దుర్గాపూర్‌లో 69వ కాంగ్రెస్ మహాసభ

విషయ నిర్ణయ సంఘ సమావేశం ప్రారంభం

దుర్గాపూర్, జనవరి 7 పి. టి. ఐ

ఆర్థిక పరిస్థితి, సంస్థాగత సమస్యలు అంతర్జాతీయ వ్యవహారాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానాలను పరిశీలించడానికిగాను భారత జాతీయ కాంగ్రెస్ 69వ మహాసభ శాఖలకు విషయ నిర్ణయ సంఘం నేడిక్కడ సమావేశమైనది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు మూడు గంటలపాటు సాగిన ఉదయపు సమావేశంలో ఆమోదించిన ఆర్థిక విధాన తీర్మానం వ్యవసాయాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యాలన్నిస్తున్నది.

వర్కింగ్ కమిటి మరో రెండు తీర్మానాలనుకూడా ఆమోదించినది. ఇందులో ఒకటి కాంగ్రెస్ పార్టీ ముందున్న కార్యక్రమాలకు సంబంధించినది. రెండవది లాలా లజపత్ రాయ్ శతజయంతోత్సవాలకు సంబంధించినది.

కాంగ్రెస్ పార్టీ ముందున్న కార్యక్రమానికి సంబంధించిన తీర్మానం కార్మికులను, యువజనులను, కర్షక వర్గాన్ని మన వద్దకు చేయడానికి ప్రత్యేక కృషి జరపాలని కోరుతున్నది.

ఆర్థిక పరిస్థితిపై తీర్మానంలోని ముఖ్యాంశాలను విలేకరులకు తెలియపరుచూ ప్రధానిశాస్త్రి వ్యవసాయానికి "అత్యధిక ప్రాధాన్యం" ఇవ్వాలని పొరపాటుగా అంతా అంగీకరించడం జరిగిందని చెప్పారు. రైతాంగంలో బలహీనమైన వర్గంవారికి ప్రత్యేక శ్రద్ధ వహించాలనికూడా కోరి చెప్పడం జరిగింది వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలకు పరపతి సౌకర్యాలు లభించడమే గాక, కూలి దున్నే భూమికి కూలియాలు కూడా పరపతి సౌకర్యాలు అందజేయాలి.

"ఇందు నిమిత్తం కూలికి ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలను కూడా కల్పించాలని" ఆయన అన్నారు.

ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించడానికి మిక్కిలి ప్రభావమైన, గ్రామీణ పరిశ్రమలలో పరిశ్రమలు నెలకొల్పే సమస్యను గూర్చి కూడా ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని ప్రధాని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి పరపళా చేయకుండా, పరిశ్రమలు నెలకొల్పడం సాధ్యం కాదని భావించడం జరిగిందని అందువల్ల యీ సమస్యకు అధికప్రాధాన్యం ఇచ్చి ఎక్కువ నిధులు కేటాయించాలని నిర్ణయించారని ఆయన చెప్పారు.

వ్యవహార వ్యవసాయాన్ని పోత్సహించడానికి, రైతులనే భూకామందులుగా చేయాలనే విధానానికి మధ్య పరస్పర విరుద్ధమైనదేదీ లేదని ఆయన అన్నారు

విషయ నిర్ణయ సంఘ పరిశీలనకు పర్యవసిస్తే సమావేశ పరిశీలనకు సమర్పించిన యీ తీర్మానం బాలుగవ ప్రణాళిక రచనకు, ప్రభుత్వ విధానాలకు ప్రాతిపదిక కాగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

యువజనుల సమస్యలను కార్మికుల సమస్యలను, రైతుల సమస్యలనుగూర్చి పరిశీలించడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక విభాగాలు ఉండాలని ప్రధాని శాస్త్రి అన్నారు.

సోషలిజంపై "ప్రైమర్"

నెహ్రూ రచనలు, ప్రసంగాలు సంపుటి విడుదల

దుర్గాపూర్, జనవరి 7 (పి.టి.ఐ.)

"జవహర్ లాల్ నెహ్రూ - కాంగ్రెస్ మేన్స్ ప్రైమర్ ఆఫ్ సోషలిజం" అనే గ్రంథాన్ని నేడు ఇక్కడ విడుదల చేయడం జరిగింది.

శ్రీ హర్షదేవ్ మాలవీయ సంకలనం చేసిన ఈ గ్రంథం మానవజీవితాలు పట్టు సోషలిస్టు దృక్పథాన్ని గురించి నెహ్రూ రచనలతోకూడుకొని ఉన్నది. అదికాలం నుంచి భారత జనజీవితం పెట్టుబడి దారీ వ్యవస్థకు చెందిన పారిశ్రామిక యుగం, సామ్రాజ్యవాద యుగంద్వారా సోషలిస్టు పద్ధతి వైపు మారుతూ పురోగమించడం వరకు జరిగిన పరిణామాలను ఆ వ్యాసాలలో నెహ్రూ వివరించారు

ఈ గ్రంథానికి ప్రధాని ఉపోద్ఘాతంలో శ్రీమతి ఇందిరాగాంధి ఇలాఅన్నారు: జీవితమనేది గురుతెరుగనంతకు ఉత్తమ పద్ధతి, జనులకు అదర్శాలే పద్ధతులు మారుతూ, అయిన రచనలద్వారా నెహ్రూ సోషలిజం భావాలకు ముఖ్య పాఠకులు గనుక శ్రీ నెహ్రూ రాసిన విషయాలపై వివరాలుగాను, సరళంగాను తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

"మనదేశంలో సోషలిజం విధానాన్ని గురించి ప్రజానీకంలో, కాంగ్రెస్ వారల మధ్యలో, సైతం చాలా అయోమయంగా అభిప్రాయాలు ఉన్నాయి ఈ విషయంపై మాతండ్రిగారి రచనలను, ప్రసంగాలను క్రోడీకరించి పుస్తకంగా ప్రచురించాలన్న శ్రీ మాలవీయ అభిప్రాయం మాకు హర్షాన్ని కలిగించినది.

ఈ పుస్తకానికి హోంమంత్రి శ్రీ నందా ఉపోద్ఘాతం వ్రాశారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం



పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ఇటీవల కాకినాడలో గూడెంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల సందర్భంగా శ్రీ నీలం సంజీవరెడ్డి జెండా ఆవిష్కరిస్తున్న భాగవతార్ మరియు విద్యార్థులు చిత్రించిన దృశ్యం

అణ్వస్త్రవిపత్తునివారణకుసమితి, అగ్రరాజ్యాల తీవ్రకృషి అవసరం

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం

దుర్గాపూర్, జనవరి 6 (పి.టి.ఐ.)

అణ్వస్త్ర ప్రమాదం నుండి మానవ జాతిని రక్షించే విషయాన్ని గురించి అగ్రరాజ్యాలూ ఐక్యరాజ్యసమితి తీవ్రంగా పరిశీలన జరపాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు సూచించింది

అంతర్జాతీయ వ్యవహారాలపై ఆమోదించిన తీర్మానముపొయిదాలో పై విధంగా సూచించడం జరిగింది

భారత ప్రజల అత్యున్నతి పొందడానికి అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే కృషిని తీవ్రతరం చేయాలని ఈ తీర్మానంలో వర్కింగ్ కమిటీ పునరుద్ఘాటించింది.

అలీన, శాంతియుత విదేశీ విధానాలనే కొనసాగించాలని; శాంతియుతం కాని ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించకుండా నిషేధం విధించేట్టు చూడడంలో సహా నిరాయుధీకరణ సంపూర్ణ నిరాయుధీకరణ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయడం నేడు ఎంతో అవసరమని కాంగ్రెస్ విశ్వసిస్తున్నదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

"ప్రపంచశాంతిప్రియాన్ని ధిక్కరించి చైనా అణ్వస్త్రాన్ని పరీక్ష జరపడం లోతైనదియం తనదిగా అణ్వస్త్రాలు వ్యాప్తి (మిగతా శివ పేజీలో)

ఎన్.జి.వోలకు కేరళ ప్రభుత్వం హెచ్చరిక

త్రివేండ్రం, జనవరి 6 (పి.టి.ఐ.)

ప్రభుత్వోద్యోగుల తీరాలను గూర్చి పరిశీలించడానికి నిరాకరించిన వేతనాల సంఘాన్ని నియమించాలనే కేరళ ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర అధికార ప్రకటన ద్వారా వెల్లడించారు.

ఎ.జి.వోల న్యాయ సమ్మతమైన కోర్కెలను ప్రభుత్వం ఉదారంగా పరిశీలిస్తోందని, ప్రత్యేక చర్యలకు పాల్పడిన ప్రభుత్వోద్యోగులను కఠినంగా శిక్షించడం జరుగుతుందని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

నెహ్రూ ఆదర్శాల సాధనకై సమైక్య కృషి సాగించాలి

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ కాంగ్రెస్ వాదులకు కామరాజ్ ఉద్బోధ

కాంగ్రెస్‌నగర్, జనవరి 7 (యు.ఎన్.ఐ; పి.టి.ఐ.)

దేశంలోనిజమైన సోషలిజం సమాజం అంతర్జాతీయంగా శాంతి స్థాపనకై నెహ్రూగారన్న కలలు ఫలించాలంటే కాంగ్రెస్‌వాదులు పరస్పర విభేదాలు విస్మరించి సమైక్యంగా కృషిచేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ మహాసభలోపం నిర్మించిన వందకి ఎదురుగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ స్వర్గీయ నెహ్రూ ప్రపంచశాంతి పోరాట్ధేశలకోసం నిత్య రామ్యమైనవారని, ఆయనకు సమర్థ లేరుకాబట్టే ఆయన లక్షించిన మహాదాశయాలే ప్రజలకు మార్గదర్శకత్వం వహించగలవని శ్రీ కామరాజ్ అన్నారు.

జవహర్ జ్యోతి ప్రజలందరి హృదయాలకు వెలుగును ప్రసాదిస్తూ ఉండగలదని శ్రీ కామరాజ్ అన్నారు

తెల్ల చొక్కాలు నీలరంగు నిక్కర్లు యూనిఫారం ధరించిన వేలాదళ వలంటీర్లు అంతకుముందు గౌరవ వందనం సమర్పించారు "జవహర్ జ్యోతి జయతే రహే (జ్వలిస్తూ ఉండాలి) పండిత్ నెహ్రూ అమర్ రహే అనినినాదాలు చేశారు.

ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి కార్యవర్గ సభ్యులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇంకా అనేక మంది మహాసభ ప్రతినిధులు జాతీయ గీతాన్ని పాము హుంకరంగా ఆలాపించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మొదట యూత్ కాంగ్రెస్‌కు చెందిన శ్రీ పూరణ్ సింగ్ ఆజాద్ హాస్పాలనుండి జవహర్ జ్యోతిని స్వీకరించి ధ్వజ ప్రతిష్ఠం ప్రజ్వలన చేశారు. నెహ్రూ ఆదర్శాలను అనుసరించడానికి యువకులు సమైక్య కృషికు ప్రతిజ్ఞ యూత్ కాంగ్రెస్ ఈ జ్యోతిని ఇక్కడికి తీసుకు వచ్చింది ఒక జీవుడైన జ్యోతిని ఇక్కడికి తీసుకు రావడానికి ముందు ఉత్తర ప్రదేశ్, బీహార్, అస్సాం రాష్ట్రాలలో ప్రదర్శించారు. మహాసభ పరిసమాప్తి అవంతరం ఇక్కడినుండి పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలమీదుగా ఈ జ్యోతిని తీసుకు వెడుతారు. మే 27 నాటికి ఢిల్లీకి చేరుకునేటప్పటికి జవహర్ జ్యోతి 12000 మైళ్ళ యాత్ర పూర్తి చేస్తుంది.

సవితి నుండి పాకిస్తాన్ కూడా వైదొలగవచ్చు

జకార్తా, జనవరి 6 రాయిటర్

అంతర్జాతీయ సంస్థద్వారా కాశ్మీర్ వివాదం పరిష్కరించాని పక్షంలో ఐక్యరాజ్యసమితినుండి ఇండోనేషియా వలెపాకిస్తాన్ కూడా వైదొలగగలదని భావిస్తున్నట్టు ఇండోనేషియా పత్రిక ఒకటి నేడు తెలిపింది.

అరబ్, ఆఫ్రికా దక్షిణ అమెరికా రాజ్యాలకూడా సమితినుండి నిష్క్రమించ వచ్చని ఆ పత్రిక భావించింది.

భద్రతామండలిలో పాలిపిద్యం వహించవలసినది మలయా తప్ప మలేసియా కాదనికూడా ఈ పత్రిక భావించింది

సమితినుండి వైదొలగాలనే నిర్ణయాన్ని గురించి రష్యాను, చెకోస్లావేకియాలలోని తమ రాయబారులకు ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాందియో వివరించారు.

వైజా, పాకిస్తాన్, చెకోస్లావేకియా, పోలెండ్ దేశాల రాయబారులతో కూడా ఆయనచర్చలు జరుపుతున్నారు

సెనేట్ సభ్యత్వానికి సిరిమావో రాజీనామా

కొలంబో, జనవరి 6 (పి.టి.ఐ.)

సిలోన్ ఎగువసభ (సెనేట్) సభ్యత్వానికి సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే రాజీనామా చేశారు.

పంజాబ్ మంత్రివర్గం విస్తరణపై ప్రకటన

దుర్గాపూర్ జనవరి 7

పంజాబ్ మంత్రివర్గం విస్తరణపై జనవరి 21వ తేదీనాడు ప్రకటన చేయనున్నట్టు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్ కిషన్ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా చర్యలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుల సూచనలు

దుర్గాపూర్, జనవరి 7

ప్రజా సామ్యం సోషలిజం లక్ష్యాలపై ఇటీవల జరిగిన మహాసభ నిర్ణయాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు ఆర్థిక విధానాలను పరిశీలించింది

వర్కింగ్ కమిటి మొత్తం మూడు పూర్లు సమావేశమై వచ్చే ఆర్థికవిధానాలపై తీర్మానం ముసాయిదాను సిద్ధంచేయడం పూర్తిచేశారు

ఆదివారం ముసాయిదా 8 పేజీలున్నది ఉన్న సంగతం నిన్న రెండు సార్లుసమావేశాలుజరిపి కొన్ని సవరణలు సూచించింది

సోషలిస్టుసూత్రంలోనే సాంఘిక న్యాయం జరిగే పద్ధతులతోనే ఆర్థికాభివృద్ధిని సాధించడం సాధ్యంకాగలదని ఆర్థికవిధానాల తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రభుత్వరంగానికి గాని ప్రైవేటురంగానికి గాని బాలుగవ ప్రణాళికలో పనులను కేటాయించేటప్పుడు ఒకవేళ అత్యవసర వస్తువులను ఉత్పత్తి చేయడం ముఖ్యం అనుకుంటే పెట్టుకోవాలని తీర్మానంలో సూచించారు ఐదవ ప్రణాళిక ఆఖరుకు నీవు ప్రణాళికను సాధించగలమని ప్రజలకు నమ్మకం వాగ్దానాలను పాద్యమైనంత వరకు పాదించగలగేటట్టు వనరుల కేటాయింపు జరగాలని సూచించారు

ఆర్థికాభివృద్ధి మరింత త్వరితగతిని జరగాలని, వ్యత్యాసాలను తగ్గించాలనికి ఆదాయం కేంద్రీకరణను, గుత్తదారీ ధోరణను అరికట్టడానికి చర్యలు గైకొనాలని తీర్మానంలో పేర్కొన్నారు.

ఆర్థిక విధానానికి సంబంధించిన తీర్మానంపై చర్చజరిగేటప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థనుగురించి పలువురుసభ్యులు మాట్లాడారు ఈ విషయంలో ఉప సంఘం కొన్ని సూచనలు చేసినట్టు తెలుస్తున్నది

బాలుగవ ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి కొంత మొత్తం కేటాయించాలని గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలకు ప్రాధాన్యం కల్పించాలని తీర్మానంలో వివరించారు.

వర్కింగ్ కమిటీ సభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాల దృష్ట్యా బాలుగవ ప్రణాళిక నిర్వచనాలను మార్పు స్వల్పంగా సవరించడం సంభవమే.

వ్యవసాయ-పారిశ్రామిక కార్యక్రమాల్లో అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులను జాగ్రత్తగా రూపొందించుకోవడం, విధ పథకాలు అమలులోకి రావడంలో జాప్యాన్ని నివారించడం పరిపాలనా సంస్కరణ సామర్థ్యాన్ని పెంపొందించడం మొదలైన విషయాలను కూడా తీర్మానంలో ప్రస్తావించారు.

ఆహార పరిశ్రమల పరిస్థితి విషయంలో వచ్చే సంవత్సరం ఆరికోత్పత్తిగాను తీర్మానం కొన్ని సూచనలు చేయటం సంభవం.

మూడవ ప్రణాళిక అఖరులోగా భూసంస్కరణల అమలును పూర్తి చెయ్యాలని తీర్మానం ఆదేశించగలదని తెలుస్తున్నది.

శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా సమావేశంలో ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ యుతులు కృష్ణమీనన్, జగజీవన్ రామ్ డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ పాల్గొన్నారు.

బాలుగవ ప్రణాళిక కార్యక్రమాలను అమలుపరచే విషయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వని పక్షంలో ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దలేమని ప్రధాని అన్నారు.

ఉప్పెన బాధితులపట్ల కాంగ్రెస్ వర్కింగ్‌కమిటి సానుభూతి ప్రకటన

దుర్గాపూర్ జనవరి 6 (పి.టి.ఐ.)

రామేశ్వరం, ధనుష్కోటి పరిసరాలలో ఇటీవల సంభవించిన ఉప్పెన, తుపానుల వల్ల నష్టపోయిన బాధితుల పట్ల సానుభూతి ప్రకటిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి సాయంత్రం ఒక తీర్మానం చేసింది

ఉప్పెన తుపాను బాధితులకు పునరావాసం కల్పించడానికి కేంద్ర, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకొనగలవన్న ఆశాభావాన్ని తీర్మానం వ్యక్తం చేసింది. సింహళంలో వాటిల్లిన ప్రకృతి వైపరీత్యంవల్ల బాధితులకు గురి అయిన వారిపట్ల కాంగ్రెస్ వర్కింగ్ మిటి సానుభూతి వెలిబుచ్చింది.

సెనేట్ సభ్యత్వానికి సిరిమావో రాజీనామా

కొలంబో, జనవరి 6 (పి.టి.ఐ.)

సిలోన్ ఎగువసభ (సెనేట్) సభ్యత్వానికి సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే రాజీనామా చేశారు.

కాంగ్రెస్ సభలలో 1500 వలంటీర్లు

దుర్గాపూర్ జనవరి 6 (యు.ఎన్.ఐ.)

కాంగ్రెస్ సందర్శకులకు సమీపంలో వసతులు చేసిన శిబిరాలలోను శాంతి భద్రతలను కాపాడడానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 900 మంది మహిళలతో సహా 1500 మంది సేవాదళ్ వలంటీర్లను సమీకరించారు

గోవా జమ్మూ, కాశ్మీర్ తప్ప దేశంలోని అన్ని ప్రాంతాల నుండి సేవాదళ్ వాలంటీర్లు మ. కాంగ్రెస్ మహాసభలకు, సమీకరించడం ఇదే మొదటి సారి.

సుమారు 82 మంది సేవాదళ్ అధికారులు మహాసభలలో పని చేస్తున్నారు 1965 సంవత్సరంలో 2 లక్షలమంది వలంటీర్లను చేర్చుకోవాలని సేవాదళ్ ఒక లక్ష్యాన్ని నిర్ణయించింది. సేవాదళ్‌లో ప్రస్తుతం 75 వేల మంది సభ్యులు మాత్రమే ఉన్నారు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో
యారో పెవిలియన్‌ను
మీరు సందర్శించారా?
లేనిపక్షంలో ఎగ్జిబిషన్‌కు వచ్చినప్పుడు తప్పక "యారో" స్టాలుకు విచ్చేయండి. అక్కడ మీకు జగద్విఖ్యాతి గాంచిన

ARROW

సోఫా
-కమ్-
బెడ్



సఖాళీనతకు సోఫా
రెడీస్టాకునుంచి లభిస్తాయి
క్రోమియం హ్యాండిల్స్‌తోగాని అవి లేకుండాగాని



సుఖంగా శయనించడానికి
పరుపుగా మార్చుకోవచ్చు
ఎగ్జిబిషన్‌ను సందర్శించే హైదరాబాద్ పుర వాసులకు, పరిసర ప్రాంతీయులకు "యారో" మేనేజింగ్ డైరెక్టరు అందించే అతుదైన అవకాశం
యారో స్టీల్ ఇండస్ట్రీస్
హెచ్. ఒ ఎయిర్ కండిషన్ పోరూము
305 కల్యాణదేవీ రోడ్, బొంబాయి-2. ఫోన్లు 86742-28976
బొంబాయి బ్రాంచి: 29 ఫ్రెంచ్ రోడ్ బొంబాయి-7
అహమదాబాద్ బ్రాంచి రిలీఫ్ రోడ్ ఫోన్ 28701

పంచాంగం

శుక్రవారం జనవరి 8

శ్వస్తిశ్రీ చంద్రమాన క్రోధినామ సంవత్సర పుష్య శుద్ధ పంచమి మధ్యాహ్నం గం. 1-25 నిం॥ వరకు తదుపరి షష్ఠి పూర్వాహ్ణం రాత్రి వారాత్రములు పూర్తి దివర్జం ఉదయం గం 8-26 నిం॥ మండి గం. 10-09 నిం॥ వరకు

ఉదయము వివాహ సంబంధం ప్రయాణములకూ, ప్రయాణములకూ, ఆర్థిక వ్యవహారములకూ; పారమార్థిక కళారంగ సంబంధ విషయములకూ అనుకూలము.

మధ్యాహ్న పాయం సమయము సాహిత్య సంగీత కళారంగ సంబంధ విషయము మాత్రమే అనుకూలము.

వ్యాపార రంగము: ప్రతి అవసరాత, ఫాటులు పేరుధర హెచ్చుతు కొంది, బంగారములు, నూనెలు నూనె గింజలు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 8 జనవరి '65

విదేశ వ్యవహారాలపై తీర్మానం

అంతర్జాతీయ పరిస్థితిపై కాంగ్రెస్ తయారుచేసిన ముసాయిదా తీర్మానంలో కొత్తదనంలేకపోగా లేకపోగా చవాసై పుణ్యంకూడా కొరవడింది. నెహ్రూ లేని కొరతను ఆ తీర్మానం మనకు ప్రస్ఫుటం చేస్తున్నది. విదేశాల ప్రభుత్వాలు సైతం యీ అంశాన్ని గమనిస్తాయి.

కమ్యూనిస్టుచైనా ఆ మధ్య చేసిన అణ్వస్త్రపాటన పరీక్షను పురస్కరించుకుని, అదే ధ్యాసతో తీర్మానం తయారు చేయబడింది. తీర్మానం సమగ్రంగా ఉండడం కోసం యిమిడ్చినతక్కినవన్నీ అలంకారాలు, అలంకారమూలే; ఎల్లప్పుడూ మనంవింటున్న ఊతపదంవలె ఉద్ఘాటనలే. మౌలికమైన సమీక్షగాని, అంతర్జాతీయ వ్యవహారాల వెనుకనున్న వివిధ ప్రోద్బలాలను లోతుగా తరచి చూడడంగాని తీర్మాన పాఠంలో మనకు ఎక్కడా కనిపించదు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నది కాంగ్రెస్ పార్టీ. అంతేగాని ప్రభుత్వంకాదు. అంచేత విదేశీక వ్యవహారాలలో చిరకాలంగా విశేషానుభవంఉన్న ఒకరిద్దరిని తీర్మాన రచనకు ఉపయోగించుకోవలసింది. అలా జరిగినట్లులేదు. శ్రీ కృష్ణమీనన్ పోనీ పాతికదృష్టితో, తీవ్రవాదంతో వ్యవహరిస్తారు కాబట్టివనికిరాదనుకుందాము. శ్రీమతి విజయలక్ష్మి పండితేమిటి? విదేశీక వ్యవహారాల విషయంలో పార్టీలో వేడు ఆమెను మించిన అనుభవజ్ఞులెవరున్నారు? బహుశా ఆమె పేరు వినబడడంలేదు అదే విచిత్రం.

తటస్థవిధానం. శాంతియుత సహజీవనం పట్ల విశ్వాసం కాంక్షితి యుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తినివినియోగించాలనే అభ్యర్థన, ప్రపంచ రాజ్యాల ఆమోదానికి భిన్నంగా చైనా అణుబంబు పేల్చినందుకు విచారం—మొదలైన వల్లింపులన్నీ తీర్మానంలో ఉన్నాయి. ఇండియా వంటి పెద్దదేశపు పరిపాలనా బాధ్యతను వహిస్తున్న గొప్ప రాజకీయపార్టీ పెద్దల నుండి అంతకన్న నిశితమైన పరిశీలనను లక్ష్యావరణను మనం ఆశిస్తాము.

స్వల్పమైనపదవివరణలతో అదే తీర్మానాన్ని పదివేలమంది ప్రతినిధులు ఆమోదిస్తారు. లోతుగా ఆలోచించడానికిగాని, తర్జనభర్జనలు చేయడానికిగాని అవకాశ మెక్కడిది?

ఆగ్నేయాసియాలో ఉద్రిక్త స్థావరాలు ఎక్కువవుతున్నాయి దక్షిణ వియత్నామ్ అరని కాష్ఠంలా ప్రజ్వరిల్లుతున్నది ఏ క్షణాన భగ్గుమంటుందో చెప్పలేము. అది చాలదన్నట్టు ఇండోనీషియా నియంత వికటాట్టహాసం చేస్తున్నాడు మలేసియాను పిండి పిండి చేస్తానని హుంకరిస్తున్నాడు ఐక్య రాజ్యసమితినుండి వైదొలగాడు. మలేసియాపై పడడానికి తత్తులుమారుతున్నాడు. బ్రిటిష్ ప్రభుత్వంమలేసియాకు అండగా నిలబడింది. సన్నద్ధంగా ఉండమని తన వైమానిక శాఖను హెచ్చరించింది. ఇండోనీషియాకు చైనా సహకారం ఉంది.

ఇవన్నీ ఉత్త ఉరుములే కావచ్చు. చివరకు ఏదో రకంగా సర్దుబాటుకావచ్చు. తరువాతి ఘట్టమేమిటనేది ఎవరూ ఊహించలేరు; కాని, కొన్నిసత్యాలను మట్టుకువిస్మరించలేము. ఈఉద్రిక్తస్థావరాలకుమనదేశం ఎంతోదూరంలో లేదు! వాటి ప్రభావంనుండి మనం తప్పించుకోలేము. అది ఒకటి. మరొక భీకరసమస్య చైనా నియంతల సామ్రాజ్యదాహం. ఆసియా అంతటిని కబళించి చైనా మార్కు కమ్యూనిజం జెండా క్రిందకు తీసుకురావాలని ఆ నియంతల పట్టుదల. ఆగ్నేయాసియాలో చిన్న దేశాలు చైనా బలాన్ని చూసి భయపడుతున్నాయి. చైనా కబంధహస్తాలు ఆసియావరకే కాక, ఆఫ్రికా వరకూ ప్రాకుతున్నాయి.

అందుకనే అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ మొన్న మొన్న తమ శాసనసభలో ప్రసంగిస్తూ, కమ్యూనిస్టు సామ్రాజ్యదాహం యూరప్‌లోకన్న ఆసియాలో ఎక్కువ భీకరంగా ఉందని హెచ్చరించారు. అతనలాలా నిజం,ఆయన చైనా నియంతలను ఉద్దేశించి ఆ హెచ్చరిక చేశారు. రష్యాలో కొత్త పాలక వర్గం యింతవరకూ శాంతిని కాంక్షిస్తున్నట్లుగానే ప్రవర్తిస్తున్నది. అంతర్జాతీయంగా ఉద్రేకాలేవీ తెచ్చిపెట్టడంలేదు. అంతేకాదు; వీలైనంతవరకూ అమెరికాతో సంబంధాలను మెరుగుపరచుకోవడం అభ్యంతరంలేదనే ధోరణి వారిలో లీలగా కనిపిస్తున్నది. చైనాతో ముభావంగానే ఉన్నారు. ఇటీవల చైనా ఆయుధాలడిగితే సరఫరా చెయ్యలేదు. ప్రెసిడెంట్ జాన్సన్ రష్యన్ నాయకులను అమెరికా ఆహ్వానించారు. ఆ వార్తను రష్యన్ పత్రికలు వెంటనే ప్రచురించాయి. దానినిబట్టి రష్యన్ వైఖరి కొంత వరకూ ముభావంగానే ఉందని అంచనా.

"సగము వెలుతురు-సగము చీకటి"-అన్నట్లుగా అంతర్జాతీయ వ్యవహారాలున్నాయి. ఈ పరిస్థితులలో మనకర్తవ్యం ఏమిటి? మన వైదేశికవిధానపు చుక్కాని ఎటు పట్టాలి? మరుపులు తిప్పుతూ, మిడిగుండాలను తప్పుకుంటూ స్వప్రయోజనాలను ఎలాసంరక్షించుకోవాలి? అవేవి మన పాలకవర్గం ఎదుర్కొవలసిన ఎదుర్కొంటున్న సమస్యలు.

వివరంగా కాకపోయినా స్థూలంగానైనా యీ పరిణామాలను, అంశాలను, సమస్యలను ముసాయిదా తీర్మానంలో ప్రస్తావించి మన ప్రాధమిక విధానాలరీత్యా పరిశీలించి ఒకగమ్యాన్ని సూచిస్తే కాంగ్రెస్ ప్రతినిధులకూ ఉపయోగకరంగా ఉండేది దేశానికి కూడా కాంగ్రెస్ అగ్రనాయకుల ఆలోచనారీతులు తెలిసేవి. కాంగ్రెస్ మహాసభల ప్రయోజనంఅదే; అధ్యయనం, వివరణ, చర్చ, లక్ష్యాల పరిశీలన—వాటిపై ఎక్కువ శ్రద్ధవహించాలి. అంతేగాని తటస్థవిధానం మా పాలసీ కాదనియుత సహజీవనం మా సిద్ధాంతం"- అని ఏకరువుపెట్టి లాభం లేదు. క్షణక్షణం పరిస్థితులు మారిపోతున్నాయి. చైనా అణ్వస్త్రపరీక్షను మనం నిరసించాముగాని ఆసియా-ఆఫ్రికాదేశాలు ఎటువంటి అభిప్రాయాన్ని వెలువరించకుండా మౌనంగా ఉండిపోయాయి. అందులోంచి మనం గ్రహించవలసింది ఏమీ లేదా?

ఆసియాలో కమ్యూనిస్టు చైనా విజృంభణపట్ల మనం తటస్థంగా ఉండగలమా? ఆశయంలోమాత్రం అసమ్మతి తెలిపి, ఆచరణలో తటస్థంగా ఉంటామా? మన విధానం ఏమిటో స్పష్టంచేయవలసి ఉంది. అంతర్జాతీయ వ్యవహారాలను సింహావలోకనం చేసి సంతమాశాస్త్రిన అది పాలసీ తీర్మానం కావేరదు బహిరంగంగా ఏమీ చెప్పడానికి యిష్టం లేనపుడు లాంఛనప్రాయమైన తీర్మానమవేది అవసరం. ఈ తీర్మానంజాతికిస్తున్న సందేశమా? విదేశాలకు మనవిధానాలను తెలియచెయ్యడమా? రెండూకాని నిర్గుణ, రూపరహితమార్గంలో రచించబడింది.

కరాచీలో ప్రభుత్వ పార్టీ సంయుక్త కార్యదర్శి అరెస్టు

రెండురోజుల అల్లర్ల సందర్భంగా పోలీసుల చర్య

కరాచీ జనవరి 7 (పి.టి.ఐ)

కరాచీలో అల్లర్లుచెలరేగిన ప్రాంతాలలో విస్తృత ఒత్తిడితో పాడిచేసిన సంఘటన తప్పతక్కిన అన్నిచోట్ల ప్రశాంతంగానే ఉన్నట్టు ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

లియాకతాబాద్, నాజిమాబాద్ గోలిమారి ప్రాంతాలలో విధించిన కర్ఫ్యూను సడలించారు పాయంత్రం 4 గంటలమండి ఉదయం 7 గంటలకు కర్ఫ్యూ ఆమలులో ఉంది ఈ ప్రాంతాలలో సైనికులు పోలీసులు రాత్రింబవళ్లు గస్తీ తిరుగుతూనే ఉన్నారు నిన్న శాంతంగా ప్రజలు నిద్రలులవు. ఇతర ప్రాంతాలమండి అరెస్టుటుంబాలు మరణిత ప్రాంతాలకు తరలిపోయారు.

అల్లర్లు చెలరేగిన మొదటి రెండు రోజులతో 20 మంది మరణించినట్లు తెలుస్తున్నది. వీరుకాక గతపోమవారం బాడు గుండు దెబ్బ తగిలి తోటకు గురియైన మరి ఇద్దరువ్యక్తులను ఆస్పత్రిలో చేర్చారు.

అల్లర్ల సందర్భంగా అరెస్టయిన వారిలో అధికారపార్టీగా ఉన్నముస్లిం లీగ్ కరాచీ డివిజన్ సంయుక్త కార్యదర్శి వయ్యద్ అలీకాజీ ఉన్నారు హింసాకాండకు కారణాలు దర్యాప్తు చేయవలసిందిగా ప్రెసిడెంట్ అయూబ్ ఉత్తర్వులిచ్చారు చేశారు.

ఆహారంలో కల్తీచేసే పదార్థాల పేర్లు దురాచారంలో ప్రదర్శన

దుర్గాపూర్ జనవరి 7 (పి.టి.ఐ)

కాంగ్రెస్ సభల సందర్భంలో ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక పారిశ్రామిక, వ్యవసాయ ప్రదర్శనలోని ఒక స్టాలులో 18 ఆహారపదార్థాలలో కల్తీ చేసే మామూలు పండక్కల్తీ పదార్థాల పేరులను ప్రదర్శించారు.

భారత్ సేవక్ సమాజ్‌కు చెందిన జాతీయ వినియోగదార్ల సేవాదళం సహాయంతో సంయుక్త పదార్థాల సమితి యీ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది

ఆహార పదార్థాలలో కల్తీ చేసే దురభ్యాసానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి యీ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు ఆహార పదార్థాలలో కల్తీ చేయడమనే పీడ అనివితీ మరో స్వరూపమని సమితిప్రతినిధి అన్నారు.

"అతివాదుల నిర్బంధంతోనే ఆగిపోరాదు"

మన ప్రభుత్వం జాతీయ సమస్యలు చెప్పుకుని గర్వించదగిన పని ధైర్యంగా ఏదైనా చేసేదనుకుంటే అది "అతివాద కమ్యూనిస్టుల నిర్బంధ" మనే చెప్పాలి చాలా ఆలస్యంగానైనా దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీయుల పాదాక్రాంత మొనర్చబూనిన ఒక విదేశీ పంచమాంగ ఏళాన్ని నిర్బంధించి, వారి జాతి విద్రోహాన్ని కార్యక్రమాలను అరికట్టగలగడం మిక్కిలి సరయినదే ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య నిజమైన భారత జాతీయుల కెవ్వరికీ యేద్రమైన వ్యతిరేక భావాన్ని కలిగించదు తద్విరుద్ధంగా ఎవరైనా బాధపడడం సంభవిస్తే మన ప్రభుత్వదృష్టి ఇంకా కొంత విస్తరించవలసిన అవసరమున్నదనే విషయాన్ని స్పష్టం చేయగలదు. ఈసందర్భంలో కమ్యూనిస్టు పార్టీ స్వరూప స్వభావాలను గురించి పరిశీలించడం అవసరమౌతున్నది.

నెహ్రూ యోగ్యతాపత్రం

చైనా భారతదేశంపై భారీయెత్తున దురాక్రమణ చేయగానే జాతీయావత్తూ లేచినిలిచి చైనా విద్రోహపూరిత అమానవ చర్యను గర్హించింది కాని ఒక్క కమ్యూనిస్టుపార్టీ మాత్రమే తటపటాయించింది. "అవును పోయిన అదు వెలలకు పోయినాడు వచ్చినట్లుగా "చాలా కాలానికి చైనా దురాక్రమణపై ఒక తీర్మానాన్ని పత్రికగేరంగా గాక మెజారిటీతో ఆంగీకరించింది. అందులోనూ చైనా దురాక్రమణను ఆసందిగ్ధంగా ఖండించక తప్పలేదు. ఇంత మాత్రానికి స్వకీయ స్వర్గీయ నెహ్రూ లోక్‌పథంలో కమ్యూనిస్టుల యీ తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ 100 శాతం దేశభక్తి యుతమైన తీర్మానం అని ఒక యోగ్యతాపత్రాన్ని కమ్యూనిస్టుపార్టీకి ఇచ్చారు నెహ్రూ ఇచ్చిన యోగ్యతా పత్రాన్ని మెడలో వేసుకుని కమ్యూనిస్టుపార్టీ సాగించిన దేశద్రోహకార్యాలకు పాలు పర్ణింతవలసి వచ్చినట్టిది. పరిహద్దు ప్రాంతాలలోని ప్రజలను మానసికంగా చైనా సామ్రాజ్య విధేయులుగా ఉండునట్లుగా తీర్చిదిద్దారు. చౌఎన్.లై సుశ్రీ కృపాపాత్రంగా వర్ణించి భారత ప్రజల సమక్షానికి ఉద్భవించిన అవతారమూర్తిగా ప్రచారంచేసే "బాల్ పోస్ట్లు" తుంటారు. చైనా సేనలను విముక్తి సేనలుగా వర్ణించి వాటిని ఆహ్వానించుటకు ప్రజల కాయత్న పరచారు. దేశ ప్రజలందరిలోనూ చైనా సమస్య తీవ్రతను శాశ్వతంగా తుడిచి వేయడంలో అనేక ప్రయత్నాలుచేశారు ఇటి దేశద్రోహకర విధానాలు సాగించే కమ్యూనిస్టులు నిర్బంధంలో ఉండవలసి యుండగా మన ప్రభుత్వ తటపటాయింపు విధానంవల్ల దేశభక్తులుగా చలామణిఅయినవారు

పార్టీలో రెండువర్గాలున్నాయా?

ఇదే సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ రెండువర్గాలుగా చీలిపోయిందనేవార్త మన ఖబోత్రవహించింది. ప్రధానంగా రెండువారాలు ఒకటి రష్యా వర్గమైతే మరొకటి చైనావర్గమైంది. వీటికే రాజకీయ పాయకులు కుడి' ఎడమ అన్నారు. పార్టీలో కనుపించిన ఈ వాటికీయ తెరమాదున్నుకుచూచి కొంత మంది అమాయకంగా వల్లమాలిన ఆశలు పెట్టుకున్నారు. కాని యిదంతా కేవలం ప్రచార తోపాటు భారతీయుల్నిమాలా మోసంచేయడం మేపనే చైనా విజాన్ని గురించి లేశ పోయారు. కమ్యూనిస్టులుయేపనిచేసినా ప్రభావంగా అందు వారి వారి ప్రయోజనం తప్పకుండా ఉంటుంది.

ముందేచెప్పిన యింటుకున్నప్రకారంగా ఒక వర్గం మితవాదం పేరుతో కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరుచుకాంగ్రెసులోని రామ పక్షీయుల పదవారంతో ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుల, పక్షుత్వాన్ని చేజిక్కించు కొనవలసి యత్నించడం ఆపయవాద పార్టి మహాసభలలో పరోక్ష ఉపదేశం ప్రకారం ఇది రష్యా వర్గం. ఇక రెండో వర్గం కాంగ్రెసు ప్రభుత్వాన్నిదుయ్యబట్టుతు ప్రజలో ఉన్న అసంతృప్తిని వినియోగించుకుని బ్రహ్మాండమైన సమ్మెలు చేయుట బాగా ఆలాభాన్నిస్పష్టించి తద్వారా ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవడం ఇదే చైనా వర్గం ఒకటి శాంతిమార్గమైతే మరొకటి విప్లవ మార్గం ఒక వర్గం రష్యా భక్తులైతే మరొక వర్గం చైనా భక్తులు వారి యిందులో భారత భక్తులుమచు చైనా లేదు.

అంతిమ లక్ష్యం ఒక్కటే!

మొదటి అయినా, కుడి అయినా అతివాదులైనా మితవాదులైనా రష్యా వర్గమైనా చైనా వర్గమైనా ఇంకా ముందు పుట్టబోయే అనేక వర్గాలైనా మూలినులైన అందరి ఆశయం ఒక్కటేనని విషయాన్ని మరువరాదు దేశాన్ని కమ్యూనిస్టు రాజ్యంగా చేయాలనుటలో యే వర్గానికి అభిప్రాయ భేదంలేదు కాని అదిఎలా చేయాలనే విధానంలోమాత్రమే అభిప్రాయభేదమున్నది కొందరు శాంతియుత పద్ధతి పరిణామంచేత మరికొందరు విప్లవ విధానమే మేలైనదనుకున్నారు. అంతే ఈ సందర్భంలో శ్రీ జి వి యల్ ఉదాహరణ చాలా యుక్తంగా ఉన్నది ఒకరోజు భార్యా భర్తలు విందుచేసుకోవడానికి ఒక కోడిని కొన్నారట దాన్ని కోసి వండియానిచేసే విధానం పంచాలని వారి ఆశయం. కాని వండియానిలో మద్రాసు మసాలా వేయాలా లేక బొంబాయి మసాలా వేయాలా? అనే దగ్గరమాత్రం వారికి తగాదా వచ్చిందట భార్య మద్రాసు మసాలా అంటే, భర్త బొంబాయిమసాలా అని తగువులాడుకుంటున్నారట ఈ తగువు మనం చూచిపోవం! కోడి ఇళతనగందం గడిచిందిలేఅని సంతోషిస్తోందట తన్ను వండడంలో వారికి అభిప్రాయభేదం లేదని. కేవలం చంపివతరువాత వండే విధానంలో వేసేమసాలా విషయంలోనే వారికి అభిప్రాయభేదమున్నదనే సంగతి ఆకోడి గ్రహించలేకపోయింది అలాగే ఈ కమ్యూనిస్టుపార్టీలోని విభేదాలనుచూచి భారత దేశపు సమస్యాన్ని గురించి మరిచిపోయేవారినిచూచి జాలి పడడమే ఆ పత్రికల ముఖ్యకార్యంగా పని చేస్తున్నాయి. చైనా ప్రమాదాన్ని తిప్పికొట్టడానికి మన దేశాన్ని పైనిలంగా ఆయత పరచేందుకుగాను మన ప్రభుత్వం తీసుకునే విదేశీ సహాయాల విషయంలో ఈ పత్రికలు చేసే గొడవ అభ్యంతరకరంగా ఉందనుకుంటే ప్రభుత్వానికి సవాలుగానూ, దేశపు తంత్రాన్నికి భంగకరంగానూ, జాతీయ సమైక్యతకు ప్రమాదకరంగానూ ఉంటున్నది దేశాన్ని సాధ్యమైనంత త్వరలో అన్ని రంగాలలోనూ జలహీనపరిచి ప్రపంచ కమ్యూనిజం నా పికి అనుకూల వాతావరణాన్ని కలిపించుటలో కమ్యూనిస్టు పార్టీ మార్గాన్ని సుగమంచేయడంలో పత్రికలు విషయంలో ప్రభుత్వ విధానం శోచనీయంగా ఉన్నది.

కమ్యూనిస్టులంతా ఒక్కటే

కేవలం కమ్యూనిస్టు పార్టీలో కలుపుకున్న వర్గాలు ఆధారంగా ఆ పార్టీని "దేశభక్తులు" "దేశద్రోహులుగా" విభజించి చూడడం కేవలం అమాయకత్వం. కమ్యూనిస్టులంతా ఒక్కటేనని విషయాన్ని అంగీకరించకపోవడం రాజకీయ విజ్ఞతా రాహిత్యమే కాగలదు కమ్యూనిస్టు పార్టీలో దేశభక్తులున్నారనుకోవడం కేవలం భ్రమను క్రమే దేశస్వాతంత్ర్య రక్షణ దృష్ట్యా ప్రభుత్వం నిర్బంధించిన కామరేడ్ కమ్యూనిస్టుల నిర్బంధంపై ప్రభుత్వ విధానాన్ని విమర్శించే కమ్యూనిస్టు పత్రికా సంపాదకులు మూడు పాయలుగా తయారయ్యారు.

రాజీనామా నిర్ణయానికి తిరుగు లేదని జకార్తా స్పష్టీకరణ

జకార్తా జనవరి 6 (రాయిటర్)

అభ్యర్థుల్యాలమితి నుండి తప్పుకోవా అన్న ఇండోనేసియా నిర్ణయానికి తిరుగు లేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు స్పష్టంచేసారు.

"ప్రెసిడెంట్ నిర్ణయాన్ని మార్చడం అసాధ్యం" అని విదేశాంగ ప్రతినిధి పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఇండోనేసియా తన రాజీనామా లేఖను ఇంతవరకు పరిశీలించడం జరగ లేదని విదేశాంగమంత్రి డాక్టర్ సుభాంద్రియో విలేకరులకు చెప్పారు. లిఖితంగా ఎప్పుడు రాజీనామా పంపించేదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

సమితికి మలేసియా విజ్ఞప్తి

కౌలాలంపూర్: (రాయిటర్)

ఇండోనేసియా రాజీనామా పై మాదాం కృష్ణస్వామి అభ్యర్థుల్యాల సమితి నుండి తొలగించేస్తే నుండి తమకు సహాయం అందకపోతే తప్పనిసరిగా వైదొలగవలసి వస్తుందని మలేసియా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ నేడు విజ్ఞప్తి చేసారు.

మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

తాము కోరుతున్న సహాయం ఎలాంటిదో చెప్పడానికి ఆయన నిరాకరించారు

కాని జరిగినప్పుడే సహాయాన్ని పంపించవచ్చునని. అయితే అంతలోగా మలేసియా నిర్ణయం గైకొనాలని టంకు మాలిమాలాడారు.

ఇది ఇలా ఉండగా బ్రిటన్ పై దాడులు యథాతథంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఇంతవరకు బ్రిటన్ నుండి దూరప్రాచ్యానికి రెండు విమానాల సైన్యం, ఒక నేవీ ట్రూప్ దళం, తరలివచ్చాయి.

టోక్యో సమితి నుండి సైతం దాదాపు అన్ని తమ నిర్ణయానికి తిరుగులేదని ప్రెసిడెంట్ సుకార్నో జపాన్ రాయబారికి స్పష్టం చేసినట్టు జపాన్ వార్తా సంస్థ ప్రకటించింది.

జకార్తాకు చైనా మద్దతు

టోక్యో. (ఎ. పి):

సమితి నుండి వైదొలగాలన్న ఇండోనేసియా నిర్ణయాన్ని చైనా నేడు బలపరిచింది.

అభ్యర్థుల్యాల సమితి అవస్థాపితాలైన వంచన అని, కొన్ని శక్తుల ఎత్తులకు తత్తులకు అతీతమైన రంగస్థలమని చైనా విమర్శించింది.

నమ్మక ద్రోహానేరంపై గుజరాత్‌లో కాంగ్రెస్ యం. యల్. ఎ.కు శిక్ష

సురేంద్రనగర్, జనవరి 6 (పి. టి. ఐ)

నమ్మక ద్రోహానేరంపై గుజరాత్ అసెంబ్లీలోని కాంగ్రెస్ సభ్యుడు ఎల్. శంకర్ మగన్‌లాల్ భట్టాకు సంవత్సర కఠినశిక్ష వేయి రూపాయల జరిమానా విధిస్తూ సురేంద్రనగర్ సెషన్స్ జడ్జి శ్రీ యం. పి. త్రివేది నిన్న తీర్పు చెప్పారు

జరిమానా చెల్లించని పక్షంలో మరి అరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని జడ్జి పేర్కొన్నారు.

ఈ కేసులోని మరిముగ్గురు నిందితు అను వదలి పెట్టారు.

వెనుక జరిగిన తరగతులకు చెందిన ఒకవర్గం వారికి ఇండ్ లో పునరావాస సౌకర్యం కల్పించే నిమిత్తం 1956లో ఇండ్ వ్యవసాయ బహుళార్థ పాదక సహకార సంఘంవారు 10,200 రూపాయల మొత్తాన్ని కుకాకు ఇచ్చారట అయితే అవసరి ఆయన అధికారాన్ని దెచ్చింతలేదని సురేంద్ర నగర్ సహకార సంఘాల అసిస్టెంట్ డిప్యూటీ రిజిస్ట్రార్ చేసిన ఆరోపణ ఆధారంతో ఈ కేసుదాఖలు చేయడం జరిగింది.

గోవా పై చర్చకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యుల వ్యతిరేకత

కాంగ్రెస్‌నగర్, జనవరి 6 (యు ఎన్. ఐ)

గోవా భవితవ్యం సమస్యపై, మహారాష్ట్ర-మైసూర్ వివాదం పై చర్చ జరపడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యులు వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తున్నది.

గోవా భవితవ్యంపై లోగడ గైకొన్న నిర్ణయానికి వర్కింగ్ కమిటీ. పార్లమెంటు బార్యాక్టుబడి ఉండగలదని కాదు అనిస్తున్నట్టు గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకోడర్ అన్నారు.

గోవాను మహారాష్ట్రలో విలీనం చేయాలనే సూచనను గత జనవరి ఎన్నికలలో అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకించారనేదే తన విశ్వాసమని ఆయన అన్నారు.

ఇందులాల్ యాజ్ఞిక్ నిరాహార దీక్ష విరమణ

అహ్మదాబాద్, జనవరి 6 (పి.టి.ఐ)

మహాగుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు అయిన శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ నేడు నిరాహార దీక్షను విరమించారు.

శ్రీ యాజ్ఞిక్ నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి పదమూడు రోజులైనది.

గుజరాత్‌లో అనారోగ్యపరిస్థితిని మెరుగు పరచడానికిగాను ప్రభుత్వం చర్యలు గైకొనేటట్టు ఒత్తిడిచేసుకు రావడానికి గాను శ్రీ యాజ్ఞిక్ నిరాహారదీక్ష ప్రారంభించారు.

గుజరాత్ సివిల్ సర్వీస్ మంత్రి నుండి వచ్చిన లేఖను పరిశీలించిన అనంతరం శ్రీ యాజ్ఞిక్ దీక్షనువిరమించడం జరిగింది.

కేరళ రాజకీయ పరిస్థితిపై కామరాజ్‌కు సాదిక్ అలీ వివరణ

కాంగ్రెస్‌నగర్, జనవరి 6 యు ఎన్. ఐ

కేరళ రాజకీయ పరిస్థితిపై కాంగ్రెస్ అధ్యక్షుడికి, ప్రధానికి వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ సాదిక్ అలీ తమ అభిప్రాయాలను వివరించారు.

కేరళ ఎన్నికలలో కాంగ్రెస్ అనుసరించ వలసిన విధానాన్ని వర్కింగ్ కమిటీ రూపొందించ దానికి వీలుగా ఆ రాష్ట్రంలో వర్తమానం పరిస్థితి తెలుసుకోవడానికి శ్రీ సాదిక్ అలీని కాంగ్రెస్ అధ్యక్షుడు నియోగించారు.

17వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జనవరి 6 ఎ ఎన్, ఎన్

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 17వ తేదీన జరగగలదని తెలుస్తున్నది.

రాష్ట్ర పద్దులలో 1965-66 సంవత్సరానికిగాను ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన వ్యయపరిమితిని గురించి సమావేశం పరిశీలించవచ్చు.

వచ్చే సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు మొదలైన ఇతర విషయాలు కూడా చర్చకు రావచ్చు.

బాణం దెబ్బవల్ల గ్రామస్థుని మృతి

కర్నూలు, జనవరి 6 (పి.టి.ఐ)

అంబు తాకుటవల్ల కడుపులో గాయపడిన 35 యేండ్ల గ్రామము డొకడు నిన్న ఇక్కడ మృతి చెందాడు.

ఈ గ్రామస్థుని పేరు మల్లయ్య ఇతడు గత సోమవారం రాత్రి ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరాన వున్న ఎర్రగూడూరు గ్రామంలోని మొక్క వంట పనిన ఒక పొలంవద్ద కాపలావుండగా అతనివద్దకు ఒక మంది చెంచులు, గిరిజనుల బృందం ఒకటి వచ్చింది ఈ బృందంలోని ఒకడు అకస్మాత్తుగా బాణంవుండి అంబును వదలగా అది మల్లయ్య కడుపులో తగిలింది. మల్లయ్యను చిత్తూరు మిత్రం కర్నూలు జనరల్ ఆస్పత్రికి చేర్చిన మీదట అక్కడ అతడు గాయాలవల్ల మృతి చెందాడు.

నిజామ్ కళాశాల ప్లాటినమ్ జూబిలీ

హైదరాబాద్, జనవరి 6

తెలంగాణా ప్రాంతంలోని ప్రముఖ విద్యాసంస్థ నిజాం కాలేజి వర్ధంతి ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి అయినదని ఈ సందర్భంగా పాటవం జూబిలీ ఉత్సవాలు జరుపనున్నట్టు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఫిబ్రవరి రెండవవారంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి.

ఉత్సవాలకు విశేషాలు పంపాలని తమ చిరునామాలు తెలియజేయాలని ఉత్తర ప్రత్యుత్తరాలు శ్రీమతి డాక్టర్ ఉస్మాన్ నిజాం కాలేజి తో జరుపవచ్చునని ప్రకటన పేర్కొంటున్నది.

దుర్గమ్ పై నలజ్ పరిహద్దు ప్రాంతాలలో అస్వస్థులైన జవాన్లకు సహాయం చేయడానికి గాను దట్టమైన మంచును, హిమపాతాన్ని లెక్కచేయకుండా హెలికాప్టర్ విమానాలు వయనిస్తున్న దృశ్యం.

కేరళ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలు

శాస్త్రి, కామరాజ్ విశ్వాసం

దుర్గాపూర్, జనవరి 6 (పి.టి.ఐ., యు ఎన్. ఐ.)

వచ్చే మార్చిలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ విజయావకాశాలను కాంగ్రెస్ వర్కింగు కమిటీ నేడు పరిశీలించింది.

శాసనసభలో కాంగ్రెస్‌కు మెజారిటీ లభించే అవకాశాలు బాగా ఉన్నాయని కేరళలో పర్యటించివచ్చిన శ్రీ సాదిక్ అలీ వివరించినట్టు తెలుస్తున్నది. కేరళ రాజకీయ పరిస్థితిని గురించి శ్రీ సాదిక్ అలీ తమ అభిప్రాయాలను వివరించారు ఏ ప్రతిపక్షం తోను ఎన్నికల పొత్తుకు దుర్యోధనవలసిన అవసరంలేదని. స్వశక్తి పైనే ఆధారపడి కాంగ్రెస్ పోటీ చేయాలనే కామరాజ్ అభిప్రాయంతో శ్రీ సాదిక్ అలీ ఏకీభవించారు.

కేరళ పరిస్థితిపై శ్రీ కె.పి. మాధవన్ నాయర్, శ్రీ వి కె. కృష్ణమీనన్ కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు, శ్రీ సాదిక్ అలీ అభిప్రాయాలతో వారు చాలావరకూ ఏకీభవించినట్టు తెలుస్తున్నది.

అన్ని స్థానాలకూ కాంగ్రెస్ పోటీ చేయనుందని ప్రభావ కార్యదర్శి శ్రీ మణియన్ తరువాత పత్రికా విలేకరులతో ప్రవచిస్తూ అన్నారు.

ఈ మహాసభలు పూర్తిగానే కేరళలో తాను పర్యటిస్తానని. ఆ మీదట అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని శ్రీ కామరాజ్ తెలిపారు.

కేంద్ర నాయకులు కూడా పెక్కుమంది కేరళలో పర్యటించి ఎన్నికల ప్రచారం జరపడం అవసరమని చర్చా సమయంలో కొంత మంది సభ్యులు సూచించారు. అతివాద కమ్యూనిస్టుల అరెస్టులను దృష్టిలో పెటుకుని వారు ఈవిధంగా సూచించారు. వారిని అరెస్టు చేయవలసిరావడానికి గల కారణాలను వివరించడం అవసరమని వారు భావించారు.

కేరళకు సంబంధించిన విషయాలపై చర్చ జరిపే నిమిత్తం ఈ నెలాఖరులో కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఢిల్లీలో జరుగుతుంది.

కేరళ ఎన్నికలలో కాంగ్రెస్‌కు విజయావకాశాలు ఉన్నాయని పార్టీ కార్యదర్శి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉభయులూ తమ అభిప్రాయం ప్రకటించారు.

కరాచీ విద్యా సంస్థల సెలవులు పొడిగింపు

కరాచి, జనవరి 6 పి.టి.ఐ

రేపు పార్లమెంటు కావలసిన కరాచీ విద్యా సంస్థల సెలవులను నిరవధికంగా పొడిగించిట్లు ఇక్కడ ప్రకటించారు.

సమ్మెకొనసాగించాలన్న విద్యార్థుల నిర్ణయాన్ని పునఃపరిశీలించి ఉండ వచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

పార్టీ సమస్యలపై అధిష్ఠాన వర్గంతో సభ్యుల చర్చలు

కాంగ్రెస్‌నగర్ దుర్గాపూర్ జనవరి 6 యు ఎన్ ఐ.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు అధికార అనధికార తీర్మానాలతో సర్వసమత మౌతుండగా వివిధ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీల సభ్యులు తమ రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను గూర్చి జాటిపై తమ వాదాలను గూర్చి కాంగ్రెస్ అధ్యక్షుడికి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలోని ఇతర సభ్యులకు వివరించడానికి సిద్ధమైపోయారు సుకరంటున్నారు.

పార్టీలోని అంతః కలహాలపై వివిధ సభ్యులు వాదనలను వినడానికి, వాటిని పరిష్కరించడానికి అధిష్ఠానవర్గ సభ్యులు ఎక్కువ కాలాన్ని వినియోగిస్తారు.

ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో పార్టీ వర్గాలకు మంత్రి వర్గ వర్గాలకు మధ్యగల విభేదాలను గూర్చి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఆయా వర్గాల నాయకులతో చర్చలు జరుపుతారు.

కాశ్మీర్ కేషనల్ కాన్ఫరెన్సు కాంగ్రెస్‌లో విలీనం చేసే ప్రకటన వాయిదా వేయవలసిందిగా శ్రీ సాదిక్ బృందం కోరవచ్చునని తెలుస్తోంది.

గోవా మహారాష్ట్రలో విలీనం చెయ్యాలని ప్రకటించి తిరిగి చర్చకు రాకుండా చూడాలని గోవా సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు.

ఢిల్లీ భవితవ్యంపై ఢిల్లీ కాంగ్రెస్ సభ్యులు తిరిగి చర్చకు తీసుకు రావచ్చు.

శ్రీ కేషనల్ కాన్ఫరెన్సు కాంగ్రెస్‌లో విలీనం చేసే ప్రకటన వాయిదా వేయవలసిందిగా శ్రీ సాదిక్ బృందం కోరవచ్చునని తెలుస్తోంది.

గోవా మహారాష్ట్రలో విలీనం చెయ్యాలని ప్రకటించి తిరిగి చర్చకు రాకుండా చూడాలని గోవా సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు.

ఢిల్లీ భవితవ్యంపై ఢిల్లీ కాంగ్రెస్ సభ్యులు తిరిగి చర్చకు తీసుకు రావచ్చు.

అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానం

(1వ పేజీ తరువాయి)

చేందడంవల్ల ప్రపంచ ప్రజలకు ప్రమాదం మరింత తీవ్రమైనది.

"మా సోర్ లో కుదుర్చుకున్న అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక అత్యవసరతకు కొంతవరకూ దోహదకారి అనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తిస్తున్నది. భూగర్భంలో జరిపే అణ్వస్త్ర పరీక్షలకుకూడా ఈ ఒడంబడికను పరిధిని పెంచవచ్చు ఈ ఒడంబడికపై ఇంతవరకూ సంతకాలు చేయని రాజ్యాలు ఇప్పుడు చేయగలవని కాంగ్రెస్ అభిస్తున్నది "అని ఈతీర్మానంలో వర్కింగ్ కమిటీ పేర్కొన్నది.

అణ్వస్త్రాల విషయంలో అనుసరించవలసిన విధానంపై నేటి సమావేశంలో ఎట్టి చారిత్రక లేకుండా చర్చ జరిగినదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేటి కాశ్మీర్ పత్రికా విలేకరులతో పత్రికగిస్తూ అన్నారు. ఇంతకుముందు వ్యతిరేకించిన వారు కూడా ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరియైనదేనని గుర్తిస్తున్నారని ఆయన అన్నారు.

పోలియట్ ప్రధాని కొసిగిన్ భారత దేశాన్ని సందర్శించి కొన్ని రోజులయ్యాక గురించి వర్ణించగా, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రష్యా పర్యటన అనంతరం ఆయన ఇండియా సందర్శిస్తారని శ్రీ స్వరణ్ సింగ్ సమాధానం మిచ్చారు.

ద్రోణాచలంనుండి రాష్ట్ర అసెంబ్లీకి ఉపఎన్నికలు

ఫిబ్రవరి 1 న పోలింగ్

హైదరాబాద్, జనవరి 6

శ్రీ నిలం సంజీవరెడ్డి రాజీనామా కారణంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పర్వతగిరి నియోజకవర్గం నుండి జరగవలసిన ఉపఎన్నిక కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నిలిపివేసింది.

అభ్యర్థిత్వాలను దాఖలు చేసేందుకు గడువు జనవరి 18. అభ్యర్థిత్వాల పరిశీలన జరిగే తేది 20. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు గడువు జనవరి 28 అవసరమయితే, 1965 ఫిబ్రవరి 14వ తేదీన పోలింగు జరుగుతుంది

ప్రధాని నివసించే గుడిసెలో సౌకర్యాలు

దుర్గాపూర్, జనవరి 6 పి.టి.ఐ

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దుర్గాపూర్ లో, వెదురు తలుపులు, మట్టి గోడలుగల పర్ణకుటీరంలో వచ్చే ఐదు రోజులు నివసిస్తారు.

కాంగ్రెస్ నగర్ లో నిర్మించిన ప్రధానమంత్రి ప్రక్కన, రెండు గదుల పర్ణకుటీరాన్ని నిర్మించారు ఈ కుటీరానికి విద్యుచ్ఛక్తి, టెలిఫోన్, ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేశారు.

ప్రధాని నివసించే కుటీరం ప్రక్కన నిర్మించిన మరొక కుటీరంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ విడిదిచేస్తారు కార్యవర్గ సభ్యులకు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులకు తక్కువ సౌకర్యాలతో ఇటువంటి కుటీరాలే ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ సభలకు నేషనల్ కాన్ఫరెన్స్ ప్రతినిధి వర్గం

దుర్గాపూర్, జనవరి 6 పి. టి. ఐ

కాంగ్రెస్ మహాసభలలో పాల్గొనడానికి నేషనల్ కాన్ఫరెన్సు కు చెందిన 16 మంది సభ్యుల ప్రతినిధివర్గం నేడు ఇక్కడికి వచ్చింది. ప్రతినిధివర్గంలో అయకులు. కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ రేపు ఇక్కడకు వస్తారు. నేషనల్ కాన్ఫరెన్స్ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

ఇండియానుండి ఐరిష్ రిపబ్లిక్‌కు సూలు ఎగుమతి తగ్గింపు

డబ్లిన్, జనవరి 6 (రాయిటర్)

ఇండియా, పాకిస్తాన్ మరో 14 దేశాలనుండి మాకు సూలు ఎగుమతి చేసుకోవడం తగ్గించాలని ఐరిష్ రిపబ్లిక్ నిశ్చయించింది.

నెహ్రూ స్మారకనిధి ఉదారంగా విరాళం ఇవ్వాలని విజ్ఞప్తి

దుర్గాపూర్, జనవరి 6 (పి టి ఐ.)

వ్యయనిమ్మర్థి పాదించి ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థను ఏర్పాటుచేయాలనే నియతమ నాయకుని లక్ష్యాలకు పత్రికలే పలించేట్లు చూసే విధంగా జవహర్ లాల్ నెహ్రూ స్మారకనిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా భారత ప్రజలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు విజ్ఞప్తి చేసింది

నెహ్రూ జాతీయ స్మారకనిధికి ఇతోధికంగా విరాళాలు చేరకపోతే నిమిత్తం ప్రదేశ్, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేయవలసిందిగా ముఖ్యమంత్రులను కోరాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది

భారత ప్రజల ప్రియతమ నాయకుడు నెహ్రూ ఆదర్శాలను వాస్తవ రూపం ధరింపచేసేటట్టు చూడవలసిందిగా ఆయన స్మృతికి తగిన చిహ్నం మరొకటి లేదనీ అందువల్ల ఈ నిధికి ఉదారంగా విరాళాలివ్వాలని వర్కింగ్ కమిటీ తన తీర్మానంలో విజ్ఞప్తిచేసింది.

భారత సైనికులపై చైనా ఆరోపణ

పెకింగ్, జనవరి 6 (రాయిటర్)

చైనా-నేపాల్ సరిహద్దులలో భారత సైనికులు అతి క్రమణలు చేసారని చైనా ఆరోపించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వానికి అక్షేపణ పంపించినట్టు చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

కేరళ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

ఆల్వేస్, జనవరి 6 పి. టి. ఐ.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడిక్కడ సమావేశమై పార్టీ ప్రణాళికా సంఘం సమర్పించిన ఎన్నికల ప్రణాళికను ఆమోదించింది.

నేడే చూడండి!

శ్రీ పబ్లిక్ ప్రొడక్షన్స్

బొబ్బిలి యుద్ధం

దర్శకత్వం: సీతారాయుడు

కమల్: హైదరాబాద్

ప్యారడైజ్: సికింద్రాబాద్

సమయాలు

కమల్ లో: 2-00, 6-00, 9-30 లకు

ప్యారడైజ్ లో: 6-00, 9-30 లకు

ఇప్పుడు నడుస్తోంది!

బసంత్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 1.30, 6.45, 9.45

— ఈస్ట్ ఇండియా రిలీజ —

త్వరపడండి!

సంక్రాంతి పండుగకు రకరకాల బట్టలకొరకై అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో నున్న

మా శక్తి సిల్క్స్టాలును

సందర్శించండి

యినుము - స్టీలు - యినుము

* స్వేచ్ఛా వ్యాపారం
* ఎట్టి నియమ, నిబంధనలుగాని పరిమితులుగాని
* లేకుండా, ఎంత పర్కు కావలసినా

యం. యస్. రౌండ్స్, ప్లాట్లు, స్క్వేర్సు, సంగిల్సు వగైరా

మా వద్ద పరవమైనధరలకు లభించునని తెలియచేయుటకు సంతసించుచున్నాము.

సేల్సు డిపోలు 1. కవాడిగుడా రోడ్డు, సికింద్రాబాదు ఫోను: కెం. 76351

2. కిషన్‌గంజ్ — హైదరాబాదు ఫోను: కెం. 42369

సికింద్రాబాదు అయిరన్ అండ్ స్టీలు సిండికేటు

రిజిస్టర్డు ఆఫీసు: బర్లింగ్టన్ పేట వద్ద, కవాడిగుడా రోడ్డు సికింద్రాబాదు (BAP)

నేడే మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల!

ముకుల్ మూవీస్ వారి

* బాఘి *

(ఈస్ట్ మన్ కలర్)

ప్రదీప్ కుమార్ — లీలానాయుడు

రాయల్ హైదరాబాద్ | ప్రకాష్ మంగళ్ హాట్ | ? ? సికింద్రాబాద్

శుక్ర, శని ఆదివారాలలో 4 ఆటలు

12-30, 3-30, 6-30, 9-30

— మూవీమ్యాక్స్ రిలీజ్ —

12 వ దిగ్విజయ సంయుక్త వారం!

ఛాయాచిత్రవారి

మంచి మనిషి

తారాగణం ఎన్. టి. రామారావు, జగ్గయ్య, జమున

దర్శకత్వం: ప్రత్యగాత్మ | సంగీతం: రాజేశ్వరరావు, చలపతిరావు

సాగర్ హైదరాబాదు | సెలెక్ట్ బోలారం

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

— వాణి రిలీజ్

కళాకేంద్ర పతాకంపై ఉదయించిన

సుమంగళి

నేడు చూడండి!

దీపక్ హైదరాబాద్, ఉలంగాల్ సికింద్రాబాద్

నవయుగ

రోజు 3 ఆటలు: 2.30, 6-00 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్

జాతి సామరస్యానికి కామన్వెల్త్ కృషి

విద్యామంత్రి చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, జనవరి 6 (పి.టి.ఐ)

కామన్వెల్త్ సంబంధాల పదవ అధికార సమావేశానికి విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. వివిధ జాతులు ఒకే సమాజంలో సహజీవనం చేయడంలో కామన్వెల్త్ ప్రపంచానికి ఆదర్శ ప్రాయం కావాలని శ్రీ చాగ్లా అన్నారు.

ప్రపంచంలోని వివిధ జాతుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడంలో కామన్వెల్త్ ప్రముఖమైన పాత్రను నిర్వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు. అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంద్వారా ప్రపంచశాంతిని పరిరక్షించడానికి కూడా కామన్వెల్త్ కృషిచేయాలని ఆయన అన్నారు.

బ్రిటన్, పాకిస్తాన్, కెనడా, సైప్రియా ప్రతినిధివర్గాల నాయకులు కూడా జాతి సామరస్యానికై కామన్వెల్త్ చేయవలసిన కృషిని వివరించారు.

పెద్దపూర సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

పెద్దపూర, జనవరి 6

నిడమానూరులో ఈ నెల 3వ తేదీ జరిగిన నల్లగొండజిల్లా పెద్దపూర సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలలో సంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షత ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. వెంకటరెడ్డి పెద్దపూర యస్. పాండురంగారావు సాగర్, కార్యదర్శి శ్రీ వి పుల్లారెడ్డి సర్వేయులు సహాయ కార్యదర్శి శ్రీ వి లక్ష్మీనరసయ్య నిడమానూరు కోశాధికారి శ్రీ ఎ. పీతాంబరరావు జాతీయ సాహెబ్ పేట ఈ ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు తీవ్రస్థాయిలో ప్రచారం చేసినట్టుమన్నా స్థానిక సమితి అధ్యక్షులు ఆయన అనుయాయులు ఈ ఎన్నికలలో లోకం చేసుకొన్నా ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడినట్టుమన్నా తెలుస్తున్నది శ్రీ వెంకటరెడ్డి సమక్షాన పంచాయతీ అధికారి శ్రీ కోటారెడ్డి ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాకిస్తాన్ నుండి వెళ్లిపోవడం లేదని వలీఖాన్ స్పష్టీకరణ

కరాచి జనవరి 6 పి.టి.ఐ

దేశం విడిచి వెళ్లిపోవడం లేదనీ ప్రభుత్వాన్ని కూలదోస్తానని పాకిస్తాన్ నేషనల్ అవామీ పార్టీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ నేడిక్కడ ప్రకటనలో స్పష్టం చేసారు.

సూర్యలంక రేవును అభివృద్ధి పరచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

బాపట్ల, జనవరి 6

ప్రస్తుతమున్న కాకాడ మచిలీపట్నం, కృష్ణపట్టణం ఓడ రేవులకంటే బాపట్లకు 3 మైళ్ళదూరంలో ఉన్న సూర్యలంక రేవు అతిముఖ్యమైనదని పరిగణింపబడుతోంది. ఆర్థికంగా అన్ని విధాల చిన్నరేవుల అభివృద్ధి పథకం కింద ఆలోచించదగ్గదనని బాపట్ల రేవు సంఘంవారు యిటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించిన ఒక పత్రికలో తెలియజేశారు.

రేవు సంఘం తరపున అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీ యం. వి రామమూర్తి లోటర్లీ అధ్యక్షులు శ్రీ కోవ ప్రభాకరరావు, బాపట్ల ఆర్టుకాలేజీ కార్యదర్శి, కాపు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలసి పై మెమొరాండంలను సమర్పించి అన్నివిధాలుగా చర్చించారు. ముఖ్యమంత్రి పానుగూలంగా విచారణ జరిపి సానుకూలంగా చర్యలు చేయగలిగినదంతా చేయగలమని రాయబార వర్గానికి హామీ యిచ్చారని తెలిసింది. మెమొరాండంలో యీ దిగువ విషయాలున్నవి.

సూర్యలంక రేవువద్ద పోటీటురు రెండు కాలాల ద్వారా ప్రవహించడం వలన, రేవు లోయకు కాపాడడంలో సంతోషకరమయినదేనీ లేదు. ప్రస్తుతం కాకాడ రేవులో జరుగుతున్న స్థాయిలో డ్రెడ్జింగ్ పనులు ఈ రేవులో జరుగుచలసిన పని లేదు. సూర్యలంక వద్ద యిసుక మీటలు వేయదు. ఈ కారణం వల్ల యిరుకు పనములవుండి రక్షణ ఈ రేవుకు భౌగోళికంగా వుంది. యీ రక్షణ కాకినాడ, బందరు, కృష్ణపట్టణం ఓడరేవులలో లేదు. విశాలమైన యీ వనరులను సద్వినియోగించుకొంటే ఆ విధాలా సౌకర్యం కలిగి యితర ఖర్చులు గూడా కలసి వస్తాయని తెలుస్తూంది. కాకినాడ రేవు కంటె చాల తక్కువ దూరంలోనే పెద్దపెద్ద వౌకలకు వడివలె ద్వారా సరుకులను ఎక్కించవచ్చు. విదేశీమారక ద్రవ్యాన్ని అధికంగా సంపాదించేవర్తినీయాపుగాకు ఈ జిల్లా నుండే ఎగుమతి అవడం వలన చాల ప్రాధాన్యంగా ఉండి సూర్యలంక రేవులో పెద్దపెద్ద నిడివిగల కార్గోలు (కైర్ స్) నిర్మించవలసిరావలసి లేకుండా పెద్ద పడవల ద్వారా స్టీమర్లలోనికి సరుకు ఎక్కించవచ్చును. బాపట్ల రైల్వేస్టేషన్ లైనులు యితర ఆవరణ పెద్దదిగా అయినందున పుగాకు వ్యాపారానికి ప్రధాన కేంద్రమైన గుంటూరు, సూర్యలంకల మధ్య దూరం మొత్తం 34 మైళ్లు మాత్రమే అయినందున యితర రేవులలో కోటి రూపాయలకు తక్కువకాని ఖర్చు సూర్యలంక రేవులో యిరువది లక్షల రూపాయలలోనే నిర్మించదగి యుండడం వలన యీ రేవునే ఎన్నుకోదగునని విజ్ఞాపన పత్రంలో వివరించబడినది. యితర చోట్లవారది నిర్మించాలంటె కనీసం పది సంవత్సరాలు పట్టడమే కాకుండా సూర్యలంకలో ఒక సంవత్సరంలోపే నిర్మించవచ్చును కాకినాడ రేవు కంటె టన్ను ఒకటికి సుమారు 15/- వరకు రవాణాఖర్చులు తగ్గగలవని కూడా పత్రంలో పేర్కొనబడింది. ప్రస్తుతం నిర్మించదలచిన లైటుహౌస్ యీ రేవుకు అతి సమీపంలో వుంటుంది.

రాష్ట్ర ఆర్థికమంత్రి కాట్టా వెంకటరెడ్డి గత 18వ తేదీన ఏలూరులో జనవరిశ్రమల సంఘానికి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

హైదరాబాద్ హిందీ ప్రచారసభ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 7

హైదరాబాద్ హిందీ ప్రచారసభ పరీక్షలు వాగిరభోధ నుంచి హిందీ విద్వాన్ వరకు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక్, మహారాష్ట్ర రాష్ట్రాల ప్రదేశాలలోను, అమోదం పొందిన ఇతరపంజా కేంద్రాలలోను, ఈ యేడు ఫిబ్రవరి 27 నుండి మార్చి 1వ తేదీలలో జరుగుతాయి.

పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి దరఖాస్తులు పరీక్షా సమయము ఆయా కేంద్ర అధికారులకు జనవరి 10వ అవ్యవసరుమలో జనవరి 31కి పంపాలి.

పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు, ఇతరవివరాలకు కేంద్ర అధ్యక్షులను కలుసుకోవచ్చును.

ఇండోర్‌లో 10 న ఇండియన్ పబ్లిక్ స్కూళ్ల మహాసభ

ఇండోర్, జనవరి 6 (పి. టి. ఐ)

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పి. చెంచయ్య ఇండియన్ పబ్లిక్ స్కూళ్ళ 27వ మహాసభను ఈనెల 10వ తేదీన ఇక్కడ ప్రారంభిస్తారు అని విషయాన్ని తెలియజేస్తూ ఇక్కడ ఒక ప్రకటన వెలువడింది.

ఈ మహాసభకు హాజరయ్యే పబ్లిక్, నైనిక్ స్కూళ్ళ ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్లు కొరకు వర్షాలు యేయనమావేశంలో ఎన్.సి.సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేందర్ సింగ్ ప్రసంగిస్తారు.

భారతదేశంలో బిటిష్ కౌన్సిల్ అమెరికా రాయబారి కార్యాలయం ప్రతినిధులు మహాసభలో పరిశీలకులుగా పాల్గొంటారు.

షర్కార్ నగర్‌లో హోమియో వైద్యశాల

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జనవరి 7

నిజాం షుగర్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్న హోమియోపతి వైద్యశాలకు రోజుకు సగటున 80 మంది రోగులు వస్తున్నారు. ఇంత మంది రోగులను ఒక్క డాక్టర్ రక్షించటం మిక్కిలి కష్టం. ఈ వైద్యశాల ప్రసిద్ధిగాంచి అనేకమందిని ఆకర్షిస్తూంది. వైద్యశాలకు మరొక డాక్టరునుకూడా నియమిస్తే ఎక్కువ మంది రోగులను శీఘ్రంగా పరీక్ష చేయటానికి వీలు కలుగుతుంది.

రాష్ట్రంలో సంపదపన్ను బకాయి పెరుగుదల

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 6

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిసంవత్సరాల నుండి సంపద పన్ను బకాయిలు క్రమేపి వృద్ధియౌతున్నాయి.

కేంద్ర ఆర్థికమంత్రి విత్త శాఖాధ్యక్షులు లభించిన వివరాలవల్ల 11.91 లక్షల రూపాయలు బకాయి ఉన్నట్టు తెలుస్తూంది.

1963-64 సంవత్సరం 11.28లక్షల రూపాయలు, 1962-63వసంవత్సరంలో 2.48లక్షలు బకాయిలు ఉన్నాయి.

చైనాకు ఇండోనీషియా విమానాల రాకపోకలు

పెకింగ్, జనవరి 7 (రాయిటర్)

ఇండోనీషియా విమానయాన సంస్థ గరుడ విమానాలు కమ్యూనిస్టు చైనాకు రాకపోకలు ప్రారంభించాయి.

కమ్యూనిస్టు చైనాతో విమానయాన ఒప్పందంకల కమ్యూనిస్టేతర దేశాలలో ఇండోనీషియా మూడవది. ఇండోనీషియా విమానాలు ప్రతి బుధవారం నాడు జకార్తా నుండి కాంటన్ వెళ్తాయి.

యు. పి. ప్రతినిధులతో వలంటీర్ల ఘర్షణ

ఒకనికి గాయాలు

దుర్గాపూర్, జనవరి 6 (పి. టి. ఐ)

కాంగ్రెస్ మహాసభ ప్రతినిధుల శిబిరంవద్ద వసతి వర్షాలపై కొంత మంది ఉత్తర ప్రదేశ్ ప్రతినిధులకు కాంగ్రెస్ సేవాదళ వలంటీర్లకు మధ్య చిన్న సంఘర్షణ జరిగింది.

ఒక ప్రతినిధికి స్వల్పంగా గాయాలు తగిలాయి.

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ అమ్యాఘోష్ ఉత్తర ప్రదేశ్ ప్రతినిధుల శిబిరానికి వెళ్ళి, యు పి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కమలాపతితో సంప్రతించి వచ్చారు.

ప్రతినిధులకు కేటాయించిన శిబిరంలో కొంత మంది ప్రతినిధులు కాని వారు ఉండటం పట్ల ప్రతినిధులు, వలంటీర్లు ఒకరిని ఒకరి పరిగా అర్థం చేసుకోలేకపోవడంవల్ల యీ సంఘటన జరిగిందని శ్రీ బహుగుణ అన్నారు.

లైబ్రరీ సైన్స్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు

నాలుగవ ప్రణాళికా కాలంలో ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6

నాలుగవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీలలోను ఏదో ఒక యూనివర్సిటీలో లైబ్రరీ సైన్స్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులను (ఎం. ఎల్. ఎస్. సి) ప్రారంభించాలని రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీల శాఖ ప్రతిపాదించింది.

పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించడానికిగాను నాలుగవ ప్రణాళికలో కొంత మొత్తాన్ని కేటాయించి పబ్లిక్ లైబ్రరీల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. రాఘవరెడ్డి తెల్పారు.

మరి 300 బ్రాంచి లైబ్రరీలు

రాష్ట్ర మంతటా మరి 300 బ్రాంచి లైబ్రరీలను ఏర్పాటుచేయడానికి నాలుగవ ప్రణాళికలో 15లక్షల రూపాయలను కేటాయించారు. సుమారు 10 లక్షల రూపాయలవ్యయంతో సుమారు వెయ్యి డెలివరీస్టేషన్‌లను కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

పరిశోధన కేంద్రాలు

హైదరాబాద్, వరంగల్ విశాఖపట్నం, తిరుపతి-యీ నాలుగవ దేశాలలోను పరిశోధన కేంద్రాలను హైదరాబాదులోని స్టేట్ సెంట్రల్ లైబ్రరీలోను గుంటూరులోని ప్రాంతీయ లైబ్రరీలోను అందులు చదువుకునే పుస్తకాల విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ రాఘవరెడ్డి వెల్లడించారు.

గుంటూరులోని ప్రాంతీయ లైబ్రరీలో తెలుగు గ్రంథాల వివరణ పంచికను తయారుచేశారని, ఆయనచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు గ్రంథాల వివరాలను సేకరించడానికి తంజావూర్ పరిషత్ మహాల్ లైబ్రరీ, కలకత్తా జాతీయ లైబ్రరీ, మద్రాస్ కన్నెమారా లైబ్రరీ లైబ్రేరియన్‌లను పంపించాలని తలపెట్టబడుతూ ఆయనచెప్పారు. తెలుగులోని కావ్యాల గ్రంథాల వివరణ పంచిక "కావ్య పాహితిమాల"ను కూడా పబ్లిక్ లైబ్రరీ శాఖ తయారు చేసింది. దేశంలో యీ విధమైన గ్రంథ వివరణ పంచికలను తయారుచేసిన తొలిరాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

కాంగ్రెస్ ఎగ్జిబిషన్ ప్రదేశం వద్ద నలుగురి నిర్బంధం

దుర్గాపూర్, జనవరి 6 (పి. టి. ఐ.)

కాంగ్రెస్ ఎగ్జిబిషన్ ప్రదేశంవద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు నిర్బంధించారు. పట్టుబడిన నలుగురిలో ఒకరివద్ద "టాయ్‌పిస్టల్" దొరికింది.

నిర్బంధితులు బీహార్‌కు చెందినవారని, ఒకటి రెండుపార్టు శిక్షణనిచ్చిన వారనీ పోలీసులు తెలియ జేశారు.

యువజన కాంగ్రెస్‌కు సిరిసిల్ల కార్యకర్తల పయనం

(ఆంధ్రభూమి విలేకరి)

సిరిసిల్ల, జనవరి 7

పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలాలో శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన అఖిలభారత యువజన కాంగ్రెస్ ఈనెల 16వ జరుగుతుంది. ఈకాంగ్రెస్ మహాసభలో పాల్గొనటానికి సిరిసిల్ల నుండి ఒక కార్యకర్తలబృందం బయలుదేరుతూంది.

మేలురకాన్నే కోరేవారు బ్రూక్ బాండ్ టీనే కావాలంటారు... ఎందుచేత?

రోజూ 7 కోట్ల 30 లక్షల కప్పుల బ్రూక్ బాండ్ టీని సేవించే వారినే అడిగి చూడండి. బ్రూక్ బాండ్ టీ ఎంతో విలక్షణమైంది మంచి టీకి ప్రాణమనే పేర్కొన్నిస్తుంది. కాని అది ఎందుకంత బాగుండుందో ఒక్కరుకూడా చెప్పలేరనుకుంటాం.

బ్రూక్ బాండ్ వారుకూడా 'మేలురకానికే' ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. భారతదేశంలో పండే రకరకాల తేయాకును అతి నేర్పుతో, జాగ్రత్తగా బ్లెండు చేస్తారు. అనగా భారతావనిలో టీ బ్లెండింగులో సిద్ధహస్తులైన బ్రూక్ బాండ్ వారి 60 నిపుణులు మించిన అనుభవం యీ బ్లెండ్లలో వ్యక్తమవుతుంది. ఆ తర్వాత దేశమంతటా వున్న 600,000ల పాపులకు వీటిని వారంవారం వెంట వెంటనే పంపుతూ వుంటారు. మీరు కొనేది అలాగే వస్తూంది. అందుకే మీరు సేవించే బ్రూక్ బాండ్ టీ నిస్సంకోచంగా ఎంతో కమ్మగా బాగా వుంటుంది!

ఎత్యావసరాలకు మేలైన వాటినే కాని అనుభవించేవారు—తీరాంధ్ర అనేకమంది—బ్రూక్ బాండ్ టీనే కావాలంటారంటే విశేషమేమీ లేదు!

PWT 88 2128

శనివారం 9-1-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: విజయవాడ నుండి రిలే 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 పి. కుప్పుస్వామి వయొలిన్ 7-45 భక్తిగీతి, పాట 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మ: 11-45 మాధ్యమిక పాఠశాలకు ఉర్దూ 12-15 హైదరాబాద్ వి వలె 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 స్వరవల్లరి విలయవిద్వాంసులు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చమన్ పహాల్ ఉర్దూలో కార్యక్రమము 2-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాటి శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసారాంశం 6-20 హైదరాబాద్ వి వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వి వలె 7-30 చిత్రసీమ 7-45 పర్వదినపు పాట: 8-00 హైదరాబాద్ వి వలె 8-20 ప్రసంగం ఉరూ 8-45 ఈ మధ్యపుపాట 9-00 నిజామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. శుభరాత్రి.

హైదరాబాద్-బి

కడప

266.8 మీ (1180 కిలో సై)

విశాఖపట్నం

822.6 మీ (980 కిలో సై)

సా: 5-00 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3360 కిలో సై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 6-40 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

5-00 హైదరాబాద్ ఎ వలె 5-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.03 మీ (7140 కిలో సై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 11-4 ఎస్. రాజమణ్యాళం 12-30 హైదరాబాద్ ఎ వలె 2.10 తుమ్మెదా సంగీత రూపకం 2-30 ఎస్. బాలచందర్: వీణ 3-30 హైదరాబాద్ ఎ వలె 4.00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 8-00 పి. కుప్పుస్వామి వయొలిన్ 8-55 హైదరాబాద్ ఎ వలె 9-10 జానపద గేయాలు 9-30 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి శుభరాత్రి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము హైదరాబాద్ నుండి 8 వలె 1-00 రేడియో కళాశాల హైదరాబాద్ నుండి 8 వలె 1-30 వార్తలు-వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసారాంశం (హైదరాబాద్ నుండి 8 వలె) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పేరు కోరుకున్న అల్లాలు 7-40 పల్లె పాట 7-45 పాట: (హైదరాబాద్ నుండి 8 వలె) 8-00 కర్ణాటక శ్రోతలకోసం పాటలు 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-10 నిజామ సంగీతం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి శుభరాత్రి.

Printed by K. K. Pattabhiram, B.A. for the Proprietors at the Good Shepherd Press, 76 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. K. Nandagopal, M.B. Publication Room Society.